# ప్రజాసమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే అఖీల ప్రియ

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 23, ప్రభాతవార్తః**

ప్రజా సమస్యలు పరిశీలించిన వెంటనే శాశ్వత పరిష్కారానికి కృషిచేస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. బుధవారం శిరివెళ్ల మండలంలోని ఎంపీడిఓ భవనంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే భూమా అఖీలప్రియ హాజరయి ప్రజా సమస్యలను స్వయంగా విని వినతిపత్రాలను సీ స్వకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందన్నారు. ప్రజావేదిక కార్య క్రమంకు వచ్చిన వినతులు మరలా రిపిట్ కాకుండా



నిర్దేశిత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అదికారులను అదేశించారు. నాడు వైసీపీ హయాంలో వైయంఎ జగన్‌మోహన్‌రెడ్డి, కోట్ల, లక్షల రూపాయల అప్పులు చేసి ఈనాడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామిలను అమలు చేయడం లేదని అంటున్నారని విమర్శించారు. రాష్ట్రం ఇంత అప్పుల ఊబిల ఉన్న కూడ పింఛన్లు ఇస్తున్నాం, మెగా డిఎస్సీ పోస్టులను విడుదల చేశాం. భూ హక్కు చట్టాన్ని రద్దుచేశాం ఇలా ఎనో న్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అలాగే మ్యానిఫెస్టో లో మహిళలకు ఇచ్చిన హామి ఈ దీపావళికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు అనేక రకాల పరిశ్రమలు తెస్తున్నారని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# ఆధార్ తరహాలో విద్యార్థులకు.. అపార్ కార్డులు ఇవ్వాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పాఠశాలల విద్యా కమీషనర్..**



**కోసిగి, అక్టోబరు 23, ప్రభాతవార్త**

ఆధార్ కార్డు తరహాలో అపార్ కార్డును ప్రతి విద్యార్థికి అందించే దిశగా కృషి చేయాలని పాఠశాలల విద్యా కమీషనర్ రాష్ట్రంలోనిఅన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు సూచించారు.. ఇందులో భాగంగా బుధవారం కోసిగి మండల విద్యాధికారిణిశోభారాణి అధ్యక్షతన వెబ్‌ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ కార్య క్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానఉపాధ్యాయులు హాజరయ్యారు.. జరిగిన ఈ వెబ్‌ఎక్స్‌లో కమీషనర్ పలు సూచనలు చేసారు.. ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా ఉపాధ్యా యులందరూ విద్యార్థులకు అపార్‌కారు ్డలను చేయించాలని సూచించారు..ఈ అపార్‌కార్డుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఒక్క స్కానింగ్‌తో విద్యార్థి సమగ్ర సమాచారం తెలుసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.. ఇందుకోసం ప్రతి పాఠశాలలో పేరెంట్, టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని, ఎఫ్‌ఎ-1, ఎఫ్‌ఎ-2 పరీక్షలను నిర్వహించి కాంప్లెక్సు సమావేశాలను పున:ప్రారంభించాలని కమీషనర్ సూచించారు..అనంతరం ఎంఈవో-2 శోభారాణి మాట్లాడుతూ పాఠశాలల విద్యా కమీషనర్ తెలిపిన విషయాలను పరిగణలోకి తీసుకుని ప్రతి పాఠశాల హెచ్‌ఎంలు త్వరితగతిన విద్యార్థులకు అపార్‌కార్డులను తయారు చేసేలా కృషి చేయాలని తెలిపారు..ఈ సమావేశంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు..

# పెద్దాస్పత్రిలో.. బిల్లుల మాయాజాలం..!

- ఇంటర్నెట్ బిల్లుల మంజూరులో అవినీతి
- కనెక్షన్ ఒక సంస్థది... బిల్లులు మరో సంస్థవి... చెక్కు మరో వ్యక్తికి..!
- రెండేళ్లుగా జరుగుతున్న అవినీతి తంతు
- కళ్ళు మూసుకుని పనిచేస్తున్న అధికారులు



**ఇంటర్నెట్ సేవలు ఒక సంస్థవి.. అగ్రిమెంట్ మరో సంస్థతో.. ఫైనల్ బిల్ మరో విధంగా.. చివరకు చెక్ వ్యక్తి పేరుతో.. ఎక్కడా పొంతన కుదరని పరిస్థితి. ఇదే కర్నూలు జనరల్ ఆస్పత్రిలో ఇంటర్నెట్ సేవలకు సంబంధించి గడచిన రెండు సంవత్సరాలకు పైగా జరుగుతున్న అవినీతి. ప్రతినెల ఇష్టానుసారంగా బిల్లులు పెట్టడం.. అక్కడి సిబ్బంది కమిషన్లతో కళ్ళు మూసుకుని రాసే యడం.. అధికారులు ఆహా అంటూ సంతకాలు చేసేయడం... ఇందుకు సంబంధించిన.. లోగుట్టు ఇది.**

**కర్నూలు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**

కర్నూలు జనరల్ ఆస్పత్రిలో ఇంటర్నెట్ సేవలు చాలా బాగా ఉన్నాయి. అందుకు సంబంధించి నగరంలోని ప్రముఖ ఇంటర్నెట్ సంస్థ అయిన డీవీఆర్ సంస్థ నుంచి కనెక్షన్లు తీసుకున్నారు. కనెక్షన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. కనెక్షన్లు ఇచ్చిన సంస్థ పేరు మీద ఫైనల్ బిల్ రెడీ అవుతుంది. ఇందులో విశేషం ఏముంది అనుకుంటే పొరపాటు. కనెక్షన్ డివిఆర్ నుంచి తీసుకున్నారు. ఫైనల్ బిల్ పెట్టే లెటర్ ప్యాడ్ కూడా ఆ సంస్థదే. కానీ ఆస్పత్రిలో ఉన్న 111 కనెక్షన్‌లకు సంబంధించి ప్రాథమికంగా ప్రతి నెల బిల్ రిసీప్ట్‌లు ఇచ్చేది మాత్రం పయనీర్ అనే సంస్థ. ఆ బిల్లులు కూడా అసలు ధర కన్నా రెట్టింపు మొత్తంతో ఉంటాయి. కారణం అసలు సంస్థతో సబ్ కాంట్రాక్ట్ అంటారు. కాని చివరకు డీవిఆర్ సంస్థ లెటర్ ప్యాడ్ మీద టోటల్ బిల్లు వేస్తూ ఫైనల్ బిల్ రాస్తారు. ఇక్కడికే ఆశ్చర్యమేస్తుంది కదా.. ఆ లెటర్ ప్యాడ్‌లో సంతకం మాత్రం ఆస్పత్రిలో సని చేసే కాంట్రాక్ట్ ఉద్యోగిది. ఇదే మరింత ఆశ్చర్యం అనుకుంటే... డి.వి.ఆర్ లెటర్ ప్యాడ్ మీద శాంక్షన్ అయ్యే బిల్లుకు సంబంధించిన చెక్కు మాత్రం సదరు ఉద్యోగి పేరు మీద వస్తుంది. ఆయన ఆ చెక్కులు డ్రా చేసుకొని అందులో కొంత ఆ ఇంటర్నెట్ సంస్థకు చెల్లిస్తున్నాడు. రెండు సంవత్స రాలకు పైగా ఈ తంతు జరుగుతుంది. అవినీతి చేయడానికి కూడా ఏదో ఒక పద్ధతి పాటిస్తారు. కాని ఇక్కడ మాత్రం తమను ఎవరు అడిగేది అనే విధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరించారు.

ఇంటర్నెట్ వైఫై సేవలు మాత్రం డివిఆర్ సంస్థవని అందరికీ తెలుస్తుంది. కానీ బిల్ రిసీప్ట్‌లు మాత్రం పయనీర్ సంస్థ పేరు మీద ఇస్తున్నారు. ఇదేంటని బిల్లులు తీసుకునే క్లర్క్‌లు ఎందుకు ప్రశ్నించడం లేదో ఊహించుకోవచ్చు. ఫైనల్ ఆ బిల్లు మాత్రం మళ్లీ డివిఆర్ లెటర్ ప్యాడ్ మీద రాస్తున్నారు. ఇదేంటని మంజూరు చేసే అధికారులు కూడా ఎందుకు అడగడం లేదో ఆలోచించవచ్చు. అంతేకాదు...

• వివరాలు 2లో

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం..

**- భూ సమస్యలు ఉంటే..అర్జీలు ఇవ్వండి..**

**- కోసిగి గ్రామసభలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్..**

**కోసిగి, అక్టోబరు 23, ప్రభాతవార్త**

రీ సర్వే గ్రామాల్లో వచ్చిన ప్రతి సమస్య పరిష్కారమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని, ఈ రీ సర్వేలో నెలకొన్న భూసమస్యలపై అర్జీలు ఇవ్వాలని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సూచించారు..బుధవారం కోసిగి మండల పరిధిలోని పెండేకల్ గ్రామానికి చెందిన రైతుల పొలాల రీ సర్వేపై కోసిగి తహశీల్దార్ నిత్యానందరాజు అధ్యక్షతన రీసర్వే గ్రామసభనిర్వహించారు..ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గతంలో రీ సరే ్వలో జరిగిన పొరపాట్లు ఉంటే గ్రామసభల్లో అర్జీలుఅందజేయాలన్నారు.. త్వరితగతిన భూ సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.. ముఖ్యంగా విస్తీర్ణంలో తేడాలు, పట్టాదారు పేర్లు మార్పు, వన్‌బి, టెన్‌వన్ అడంగల్‌లో చేర్పులు మార్పులు ఎటువంటి చిన్నచిన్న లోటుపాట్లు ఏమైనా ఉన్నట్లయితేపరిష్కారం చేస్తామన్నారు.. రైతులు సహకరించి భూ సమస్యలు ఏమైనా ఉన్నచో అర్జీల రూపంలో తమ దృష్టికి తీసుకురావాలని, అనంతరం పలువురు రైతులు అర్జీలు అందించారు.. పట్టాదారు పేరు సక్రమంగా నమోదు కాకపోవడంతో పాటు సర్వే నెంబరుభూ విస్తరణ తదితర సమస్యలపై రైతులు స్థానిక తహశీల్దార్‌కు అర్జీలు అందజేసారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ సర్వేయర్ వేణుసూర్య, ఉప తహశీల్దార్ రుద్రగౌడ్, ఎంఆర్ఐ తిక్కసా ్వమి, విఆర్‌వోలు శ్రీనివాసులు, మారెన్న, వీరేష్, తదితరులు పాల్గొన్నారు..



# రోడ్డు ప్రమాదాలు జరుగకుండ.. పటిష్టమైన చర్యలు చేపట్టండి

**- పెండింగ్‌లో ఉన్న రోడ్డు మరమత్తుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**ఆదోని,అక్టోబరు 23,ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదాలు జరుగకుండ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమీక్షలు జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల గురించి ఆరాతీశారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఆర్అండ్‌బి అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలం ఉన్న నేపథ్యంలో డ్రైనేజీ,మ్యాన్ హోల్ ఎప్పటికప్పుడు శుభ్రపరిచి బ్లాక్‌కాకుండ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. బ్లాక్ స్పాట్స్ వాటిని గుర్తించి సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణించే వాహనాలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. నూతన ట్రాఫిక్ చట్టాలను ప్రజలకు అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించి వారిని హాస్పిటల్‌కు తీసుకువెళ్లే సమయం జీఓ అవర్/గోల్డెన్ అవర్ వాటి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి రోడ్డు భద్రత చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి వసుంధర,మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ అనుపమ,ఆర్టీఓ నాగేంద్ర,మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిసిరదీప్తి,ఆర్అండ్ డిప్యూటి ఇంజనీర్ వెంకటేశ్వర్లు,డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి,డిఎల్‌పిఓ కార్యాలయ పరిపాలనాధికారి వీరభద్రప్ప,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నీటి వసతుల్లేక విద్యార్థుల అవస్థలు

**- వార్డెన్ నిర్వాహకం వల్లే ఇబ్బందులు**

**కోడుమూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త ః**



కోడుమూరు ప్రభుత్వ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు నీటి వసతుల్లేక నానా అవస్థలకు గురవుతున్నారు. హాస్టల్‌లో ఏర్పాటు చేసిన బోర్ పనిచేయక గత పది రోజులవుతోంది. అయితే ఇక్కడ పనిచేసే హాస్టల్ వార్డెన్ పనిచేయని బోర్‌కు వెంటనే మరమ్మత్తులు చేయక పోవడంతో విద్యార్థులకు మంచి నీటి సమస్యలు తీవ్రం అయ్యాయి. ఈ విషయంపై విద్యార్థులంతా హాస్టల్ అధికారి దృష్టికి తీసుకుపోయినా ఏమాత్రం స్పందించడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. దీంతో విద్యార్థులంతా నీటి కోసం రోడ్లపైకి వచ్చి నీటిని తెచ్చుకుంటున్నారు. ఒక పక్క తాగు నీటితో పాటు, వారి కాలకృత్యాలకు స్నానాలకు నీరు లేక విద్యార్థులు అల్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్స్‌లో చదువుకునే విద్యార్థుల సంక్షేమం కోసం ఏటా కోట్లాది రూపాయలు వ్యవయం చేస్తున్నా .. హాస్టల్స్‌లో నెలకొన్న సమస్యలతో విద్యార్థులు పడుతున్నా ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావనే చెప్పాలి. ఈ లోపాలపై జిల్లా స్థాయి ఉన్నతాకారులు తరుచూ తనిఖీలు చేస్తే కొ ంత మేరకైనా విద్యార్థుల అవస్థలు తెరపైకి వచ్చే అవకాశాలున్నాయని విద్యార్థుల తల్లీదండ్రులు కోరుతున్నారు. దీంతో వసతి గృహాలల్లో చదివే విద్యార్థులకు కనీసం వసతులు, సౌకర్యాలు లేక పడుతున్న అవస్థలు వారి చదువులు గుది బండగా మారుతున్నాయి. ఇలాంటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు, మండల స్థాయి అధికారులు కానీ, జిల్లా షోషల్ వెల్‌ఫేర్ ఉన్నతాధికారులు హాస్టల్ పర్యవేక్షణలు లేక పోవడం వల్లే విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

# ఇసుక పూర్తిగా ఉచితం : మంత్రి టి.జి.భరత్

- రీచ్‌ల వద్దే కాక, ఎక్కడి నుంచైనా ఇసుక తీసుకెళ్లొచ్చు
- గ్రూపులుగా ఏర్పడి ఇసుకతో వ్యాపారం చేయాలని చూస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో మంత్రి టి.జి భరత్ వీడియో కాన్ఫరెన్స్

**కర్నూలు జిల్లాలో వినియోగదారులందరికీ ఉచిత ఇసుక అందివ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయం నుండి కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, మైనింగ్ శాఖ డిడి రవిచంద్ లతో మంత్రి టి.జి భరత్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజలందరికీ మేలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తోందన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని సక్రమంగా అమలు చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు అవసరమైన ఇసుకను రీచ్‌ల వద్ద నుండే కాకుండా ఎక్కడి నుంచైనా తీసుకోవచ్చని చెప్పారు.**



**కర్నూలు, అక్టోబరు 23, ప్రభాతవార్త :**

నది సమీప గ్రామాలు, పట్టణాలకు చెందిన వారు తమ నిర్మాణ అవసరాలకు ఇసుకను తవ్వి ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా ఉచితంగా తీసుకెళ్లొచ్చన్నారు. దీని వల్ల ఇసుకను తీసుకెళ్లేందుకు ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. తక్కువ ధరకే ఇసుక లభ్యమయ్యే పరిస్థితులు కల్పించినట్లు మంత్రి చెప్పారు. జేసీబీలతో ఇసుకను తవ్వి.. ఒకే చోట నిల్వ చేసి అక్రమంగా సంపాదించాలని చూస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రూపులుగా ఏర్పడి ఇసుక కొరత సృష్టించి వ్యాపారం చేయాలనుకుంటే చూస్తూ ఊరుకోమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉచిత ఇసుక విధానం అమలవ్వాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఉచిత ఇసుక విధానంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసే పరిస్థితి తీసుకొస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో ఉన్న ఇసుక విధానానికి తమ కూటమి ప్రభుత్వంలో అమలుచేస్తున్న ఉచిత ఇసుక విధానానికి ప్రజలకు స్పష్టమైన తేడా కనిపించాలన్నారు. ఇల్లు కట్టుకునే ప్రతి ఒక్కరూ ఇసుక విషయంలో ఇబ్బందులు పడకూడదన్నారు. ఇసుకను తవ్వి జిల్లా సరిహద్దులు దాటించి అమ్ముకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# మున్సిపల్ టౌన్ హాల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టరు రాజకుమారి



**నంద్యాల, అక్టోబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధిః**

నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్‌హాల్‌ను జిల్లా కలెక్టరు జి.రాజకుమారి బుధవారం సాయంత్రం అకస్మికంగా సందర్శించారు. పట్టణ నడిమధ్యన విశాలంగా ఉన్న మున్సిపల్ టౌన్ హాల్‌ను ఎందుకు నిరుపయోగంగా ఉంచారని కలెక్టరు మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. మున్సిపల్ టౌన్ హాల్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. టౌన్‌హాల్‌లో డయాస్ సీటింగ్, అరేంజ్‌మెంట్, లైట్లు, ఫ్యాన్లు, టాయిలెట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర మరమ్మత్తులు ఏమైనా ఉంటే వివరాలు ఇవ్వాలని కలెక్టరు మున్సిపల్ అధికారులకు సూచించారు. నంద్యాల ఆర్డీఓ మల్లిఖార్జునరెడ్డి, మున్సిపల్ అధికారులు తదితరులు కలెక్టరు వెంట ఉన్నారు.



# లాభాపేక్ష లేకుండా.. సేవ చేయండి : జిల్లా కలెక్టర్

**: వైద్య రంగంలో పరిశోధనలతో సరికొత్త వైద్య పద్ధతులను కనిపెట్టాలి**

**: నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, అక్టోబరు 23, ప్రభాతవార్త :**

భావి వైద్యులుగా లాభాపేక్ష లేకుండా పేదలకు సేవ చేయాలని, వైద్య రంగంలో పరిశోధనలతో సరికొత్త వైద్య పద్ధతులను కనిపెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నీట్ పరీక్షలో మెడిసిన్ సీటును సాధించిన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో చిన్నటేకూరులోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటీ మెడికల్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది నీట్ లో ప్రతిభ కనబరిచి మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ విద్యార్థులందర్నీ కలెక్టర్ శాలువాతో సత్కరించి, పెన్నును బహుమతిగా అందచేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులు, అధ్యాపకులతో సమావేశం అయ్యారు. వారితో మాట్లాడుతూ భవిష్యత్తులో వైద్యులుగా సమాజానికి సేవ చేయాలని సూచించారు..లాభాపేక్ష లేకుండా పేదలకు





సేవలందించాలని సూచించారు.. వైద్య రంగంలో పరిశోధనల వైపు దృష్టి సారించి, మరెన్నో వైద్య పద్ధతులను కనిపెట్టాలని సూచించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో పాటు అధ్యాపకులను అభినందిం చారు. కల్లూరు మండలం చిన్నటేకూరులోని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటీ మెడికల్ అకాడమీ లో అడ్మిషన్స్, సౌకర్యాల గురించి డిసివో, అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది అకాడమీ నుండి 20 మంది విద్యార్థులు ఎంబిబిఎస్‌కు, 8 మంది విద్యార్థులు ఐఐటీకి, 25 మంది విద్యార్థులు నిట్ కు, 7 మంది విద్యార్థులు సియూసెట్, ఒకరు ఐఐఐటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారని డిసిఓ కలెక్టర్ కు వివరించారు..కార్యక్రమంలో డిసిఓ శ్రీదేవి, ఐఐటీ మెడికల్ అకాడమీ డైరెక్టర్ ప్రత్యూష, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న వేదావతి

**హోళగుంద, అక్టోబర్23, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మార్లమడికి గ్రామం వద్ద ఉన్న వేదావతి(హగరి) ఎగువను కురుస్తున ్న భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తుందని మార్లమడికి గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటకు రాక పోకలు సాగించే బ్రిడ్జి పై నుంచి వేదావతి నది ఉధృతంగా ప్రవహిస్తుం దని కర్ణాటక, ఆంధ్రకు రాకపోకలు నిలిచిపోయాయన్నారు. ఎవరు కూడా నది నీళ్లల్లో పోకూడదని గ్రామ ప్రజలు హెచ్చరించారు.



## పెద్దాస్పత్రిలో.. బిల్లుల మాయాజాలం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** డివిఆర్ లెటర్ ప్యాడ్‌లో ఆస్పత్రి ఉద్యోగి సంతకం ఉంటుంది. ఇది పూర్తిగా క్రిమినల్ యాక్టివిటీ. ఈ విషయాన్ని అధికారులు ఎలా సమర్థిస్తున్నారు. అందులో అంతర్యమేమిటి. చెక్కు మాత్రం సదరు కాంట్రాక్టు ఉద్యోగి సంస్థ మీద కాక ఉద్యోగి పేరు మీద ఇస్తున్నారు. ఇది ఏమైనా అర్థమవుతుందా.. ఇలాంటి తతంగం ఎక్కడైనా జరుగుతుందా.. కాని అదే జరిగింది. గడచిన రెండు సంవత్సరాలలో ఆడిట్ అధికారులైన ఈ విషయాన్ని ఎందుకు ప్రశ్నించలేదో అర్థం కాని పరిస్థితి. అంటే ఆడిట్ అధికారులను కూడా మాయలో పడేశారా.. ఇంతటి మాయాజాలానికి కారణం ఆసుపత్రిలోని బిల్లులు రాసే క్లర్క్ లేనా..? బిల్లులకు సంబంధించి సంతకాలు పెట్టే అధికారులా..? నిగ్గు తేలాల్సి ఉంది.

ఇందులో మరో కోసం మెరుపు... ఈ విషయంపై ప్రభాతవార్త ప్రశ్నించడంతో అక్కడి సిబ్బంది సర్దుబాటు చేసే ప్రయత్నం చేశారు. ఇందులోనూ మరో భారీ తప్పిదం చేశారు. ఈనెల ఇవ్వవలసిన చెక్కును సరాసరి డివిఆర్ సంస్థ పేరు మీద ఇచ్చారట. మరి డివిఆర్ సంస్థతో కాంట్రాక్టు ఎప్పుడు మాట్లాడారు. అగ్రిమెంట్ ఎప్పుడు చేసుకున్నారు. ఏకంగా చెక్కు ఎలా ఇచ్చారు. ఇప్పటికిప్పుడు చెక్కును ప్రధాన సంస్థ పేరు మీద ఇచ్చాం అంటున్నారు. అది ఎలా సాధ్యం. ఆ చెక్కు మొత్తానికి ఎవరు బాధ్యులు అవుతారు. అసలు ఇది ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆస్పత్రా లేక వ్యక్తిగతంగా నడిపే చేపల మార్కెటా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా కర్నూలు జనరల్ ఆస్పత్రిలో జరుగుతున్న పలు అవినీతి అక్రమాలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. అందులో ఒకటిగా ఇంటర్నెట్ వైఫై బిల్లు వివరాలు బయటకు వచ్చాయి. ఈ బిల్లులకు సంబంధించి ఫైల్ పుటప్ చేసిన సిబ్బంది మొదలు.. సంతకాలు చేసిన అధికారులు కూడా ఈ విషయానికి పూర్తిగా బాధ్యులే అని చెప్పనవసరం లేదు. వారిపై ఖచ్చితమైన చర్యలు తీసుకుంటే ఉన్నతాధికారుల నిజాయితీ తెలిసిపోతుంది.

**వివరణ..** ఇంటర్నెట్ సేవలకు సంబంధించి బిల్ రిసీప్ట్‌లు ఒక సంస్థ నుంచి, ఫైనల్ బిల్ డీవీఆర్ నుంచి, చివరకు చెక్కు మాత్రం వ్యక్తి పేరు మీద ఇవ్వడంపై.. ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి రమేష్ బాబును ప్రభాతవార్త వివరణ కోరడం జరిగింది. ఈ విషయం ఈ మధ్యనే తన దృష్టికి వచ్చిందని అన్నారు. దీంతో ప్రస్తుతం ఆ బిల్లును ఆపేయాల్సిందిగా సూచించానని వివరణ ఇచ్చారు.

## మహిళా కానిస్టేబుళ్లకు అవగాహన సదస్సు



**ఆలూరు రూరల్, అక్టోబర్23, ప్రభాతవార్త:** ఆలూరు మండలంలో ఉన్నటువంటి సచివాలయ మహిళా కానిస్టేబుళ్లకు ఆలూరు ఎస్ఐ నరసింహులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహులు మాట్లాడుతూ ఎవరైనా ఊరికి వెళితే వారు మొబైల్ నంబర్ తీసుకోవడంతోపాటు వారి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే మహిళల అత్యాచారాల పై ఆయా సచివాలయాల పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో యువతులకు చిన్న వయస్సులోనే వివాహాలు చేయకుండా చూడాలని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు గురించి వారికి తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లోని ప్రజలు ఉపాధి కోసం ఊరికి వెలుతుంటారని వారితోపాటు చదువుకునే పిల్లలను తీసుకువెళ్లకుండా విద్యాభ్యాసం కొనసాగించే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా సచివాలయాల పరిధిలోని కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– ఎస్ఐ బాలనరసింహులు



**హోళగుంద, అక్టోబర్23, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బాలనరసింహులు అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బొమ్మగుండనహళ్లి గ్రామంలో ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే చదువు యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు. పిల్లలు చదువు పై శ్రద్ధ పెట్టేలా తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు. అలాగే ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎవరు కూడా బాణసంచా, టపాకాయలు విక్రయించకూడదని హెచ్చరించారు. అనుమతి లేకుండా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరింఆచరు. ఈ కార్యక్రమంలో సిబ్బందితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విలువలు పెంచేందుకే కస్టమర్ కేర్ మహోత్సవ్ ప్రారంభం

**కర్నూలు విద్య, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

తమ మొదటి వాణిజ్య వాహనాన్ని 1954 అక్టోబర్ 23న మార్కెట్‌లోకి విడుదల చేసినట్లు టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీస్ వాఘ్ పేర్కొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 23 మాకు ప్రత్యేకమైన రోజు అని అందువల్లనే తాము కస్టమర్ డే గా నిర్వహించుకుంటున్నామని తెలపడానికి మాకెంతో గర్వంగా ఉందన్నారు. ఈమహోత్సవ్ ఈనెల 23 నుండి డిసెంబర్ 24వ తేది వరక దేశవ్యాప్తంగా ఉన్న టచ్ పాయింట్‌లో సంస్త కొనుగోలు దారులకు ఆహ్లాదపరిచే విధంగా వాటాదారులు అందరితోను సత్సంబంధాలు బలపదం చేయాలని లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వివరించారు. తద్వారా వ్యాపారాలకు గణనీయమైన విలువలు జోడిస్తుందని తాము విశ్వసిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం సంపూర్ణ సేవా 2.0 కార్యక్రమం ద్వారా సమగ్ర వాహన జీవిత చక్ర నిర్వహణ కోసం రూపొందించిన విలువ అధారిత సేవలను కూడ కలిగి ఉందని తెలిపారు. వాహనం నడిచే సమయాలను పెంచడానికి యాజమాన్యం మొత్తం విజయాన్ని తగ్గించడానికి వీలు కల్పిస్తుందని గిరిష్ వాఘ్ వెల్లడించారు.

## బీరవోలులో గ్రామసభ



**బనగానపల్లె, అక్టోబర్23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే గ్రామ సభ కార్యక్రమాన్ని మండలంలోని బీరవోలు గ్రామంలో బుధవారం తహసీల్దార్ బి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూ రీ సర్వే కార్యక్రమంలో భూమికి సంబంధించిన పలు సమస్యలు వాటి పరిష్కారాల పై భూ రీ సర్వే కార్యక్రమంలో సమస్యలు పరిష్కారమయ్యేలా రెవెన్యూ అధికారుల పనిచేస్తున్నాని, గ్రామసభలో భూ సమస్యల పై రైతులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరితగతిన భూ సమస్యలు పరిష్కారమయేౌలా చూస్తామని తెలిపారు. వివిధ సమస్యల పై 29 వినతులను స్వీకరించారు. రీ సర్వేలో జరిగిన లోపాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాఘవేంద్రరావు, మండల సర్వేయర్ గీతా గాయత్రి, అఖిల, సంగీత, నాయక్, భాస్కర్, వీఆర్వోలు బాషా, మధు, నాగేశ్వరరావు, వెంకటసుబ్బారెడ్డి, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ శవం లభ్యం



**బనగానపల్లె, అక్టోబర్23, ప్రభాతవార్త:** బనగానపల్లె పోలీస్‌స్టేషన్ పరిధిలో తమ్మడపల్లె రహదారిలో గల ఎస్సార్బీసీ సబ్ కెనాల్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ దుగ్గిరెడ్డి తెలిపారు. ఎవరైనా మహిళా ఆచూకీ తెలిస్తే సీఐ నంబర్ 9221101124, ఎస్ఐ నంబర్ 9121101042 సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు గని విద్యార్థిని ఎంపిక



**గడివేముల, అక్టోబర్23, ప్రభాతవార్త;** మండలంలోని గని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తొగట జ్యోతి అనే విద్యార్థి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల హెచ్ఎం ఎన్.శ్రీధర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఇమామ్‌వలి బుధవారం తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థిని తొగట జ్యోతిని, పీడీని అభినందించారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు చదువులో రాణించేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ టి.వెంకటనాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో సమావేశం

**కౌతాళం, అక్టోబర్23, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో ఎంపీడీఓ సుబ్బరాజు సమావేశమయ్యారు. నవంబర్ 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీం కింద పంపిణీ చేసే కార్యక్రమం, గతంలో పెండింగ్‌లో ఉన్న పెన్షన్ మొత్తాన్ని సంబంధిత అధికారులకు తిరిగి చెల్లించుట, స్కూల్ ఇన్‌స్పెక్షన్లు, టాయిలెట్స్ అప్‌లోడింగ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సిబ్బందికి ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సత్యన్న, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు కుమారస్వామి, మధుబాబు, భారతి, ఉమేష్ , మణి, స్వామి, షఫీవుల్లా, వంశీ, నరసింహాయాదవ్, కేశాలు ధనేశ్వరరెడ్డి, మధుసింగ్, రవీంద్రనాథ్, జూనియర్ అసిస్టెంట్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వ రాయితిలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆత్మకూరు, అక్టోబర్23, ప్రభాతవార్త:**



మినుము పంటలో విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుదవారం మండల పరిధిలోని వడ్లరామాపురం, కృష్ణాపురం గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మినుము పంటలో విత్తన శుద్ధి, ఆశించే పురుగులు, తెగుళ్ల గురించి తెలియజేశారు. మినుము విబి ఎన్-8 రకము చిరు సంచులు 100శాతం రాయితీపై ప్రభుత్వం అమలు చేస్తున్న విషయాన్ని తెలియజేస్తూ రైతులకు పంపిణి చేశారు. పప్పుశనగ 25శాతం రాయితీపై 50 కంటల్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతాం

– తహసీల్దార్ సతీష్

**హోళగుంద, అక్టోబర్23, ప్రభాతవార్త:** రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హోళగుంద తహసీల్దార్ సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పై దరఖాస్తుల స్వీకరణ గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముద్దటమాగి గ్రామంలో 54 భూ సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించామన్నారు. అయితే త్వరలోనే అర్జీల రూపంలో వచ్చిన సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని వారు తెలిపారు. అవే కాకుంగా గ్రామంలో ఎవరికైనా భూ సమస ్యలు ఉంటే గ్రామసభ దృష్టికి తీసుకురావాలని దళారులను నమ్మి మోసపోవద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్, భూ రీ సర్వే డీటీ ముకుందరావు, వీఆర్వో నాగరాజు, ప్రహ్లాద్, సురాంజనేయులు, గ్రామ కూటమి నాయకులు బీరప ్ప, చాగప్ప, సర్వేయర్లు శ్రీనివాసులు, నాగరాజు, ఆనంద్, గోవిందు, జయమ్మ, ప్రియాంక, రాజేశ్వరి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలపై విద్యార్థులకు శిక్షణ

**చాగలమర్రి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు పలు రకాల నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు బాలయ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సెంట్రలీ స్పాన్సర్డు స్కీం ఆఫ్ ఒకేషనలైజేషన్ సెంకరీ ఎడ్యుకేషనల్ ఇంన్స్టియల్ ఇందుస్ ట్రైనింగ్‌లో భాగంగా పట్టణంలోని సెట్టివీడ్ బస్టాండ్ సమీపంలో ఉన్న ఆంధ్రప్రగతిఇ గ్రామీణ బ్యాంకులో మేనేజర్ పవన్‌కుమార్‌రెడ్డి బ్యాంకింగ్ వ్యవస్థ, బ్యాంక్‌లో ఖాతా వ్యక్తిగత ఋణాలు, ఎడ్యుకేషన్ ఋణాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, విత్రాలు ఖాతాలో డబ్బు జమలు, యూపిఐ నెట్ బ్యాంకింగ్ ఫోన్ పే, మొబైల్ డిజిటల్ లావాదేవీలు, సెక్యూరిటీ చర్యలు, సైబర్ నేరాలు, వ్యక్తిగతంగా ఏవయస్సులో బ్యాంకులలో ఖాతాలు తెరవాలి, ఫైనాన్సియల్ నిలదొక్కుకొనుట పలురకాల నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, మాభాష, శ్రీనువాసులు, మధరిమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామ సభలో 44 దరఖాస్తులు



**నదికొట్కూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో 44 దరఖాస్తులు వచ్చాయని రీసర్వే డిప్యూటి తహసిల్దార్ జె. సత్యనారాయణ తెలిపారు. బుధవారం జరిగిన ఆయన మాట్లాడుతు రీ సర్వేపూర్తి అయినందున ఇంకా ఏమైన సమస్యలు దరఖాస్తులు ఇవ్వాలని వాటిని పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటామని, దీనిని రైతులు సద్వినిఇయోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజు మండల సర్వేయర్, నవ్య, వెంకటేశ్వర్లు, ఆనంద్, సుజాత, శ్రీనువాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు రూ.20వేలు ఆర్థిక సహాయం

**దేవనకొండ, అక్టోబరు 23, ప్రభాతవార్త :** పత్తికొండ మండలం చందోలి గ్రామంలో తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో అనాధలుగా మిగిలిన ముగ్గురు పిల్లలకు అండగా నిలిచేందుకు దేవనకొండకు చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ ఏ ఉచ్చీరప్ప,కె విజయరాజులు రూ.20వేలు ఆర్థిక సహాయం అందచేశారు. చందోలి గ్రామానికి చెందిన తుప్పటి లక్ష్మి(33)కూలీగా జీవనం సాగిస్తూ ఆమెకు ఉన్న ముగ్గురు పిల్లలను పోషించుకుంటూ ఆదివారం మృతిచెందింది. ఆమె భర్త అంజయ్య రెండేళ్ల కిందట అనారోగ్యంతో మృతిచెందడంతో అనాధలైన ముగ్గురు పిల్లలను ఆదుకునేందుకుగాను మానవతా దృక్పథంతో వారికి ఆసరాగా నిలిచేందుకు ఆర్థిక చేయూతనందించినట్లు తెలిపారు. రిటైర్డ్ హెడ్మాస్టర్ ఏ ఉచ్చీరప్ప,కె విజయరాజులు రూ.20వేలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బి రామాంజనేయులు,నెల్లిబండ మల్లికార్జునరెడ్డి,వి ధర్మతేజ,ఎం నరేష్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 320అర్జీలు

**దేవనకొండ, అక్టోబరు 23, ప్రభాతవార్త**



మండల పరిధిలోని జిల్లెడబుడకల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించగా భూ సమస్యలకు సంబంధించి 320అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ లోకేశ్వరరావు తెలిపారు. రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరించిన రైతులకు 15రోజుల్లో న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. భూ రీసర్వేలో తలెత్తిన సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ రెవెన్యూ సదస్సులో రీసర్వే డిటీ అమీనాబేగం,మండల సర్వేయర్ మేఘశ్యాం శర్మ,విఆర్ఓలు ఆనంద్‌కుమార్, సలోమి,కేధార్,విలేజ్ సర్వేయర్లు పిక్కిలి ఈశ్వర్,అశ్వత్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ పాలకమండలిలో బ్రహ్మణులకు స్థానం



**కర్నూలు విద్య, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** ఏపీ క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అందులో ముఖ్యంగా దేవాలయ పాలక మండలిలో 15 మంది సభ్యులను 17 మందికి పెంచడం అందులో ఇద్దరు బ్రహ్మణులకు స్థానం కల్పించడం హర్షించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు యన్ వెంకటరామరాజు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిని నెరవేర్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగరాజా శర్మ, జిలాల్ల అధ్యక్షులు వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల, మేకల పెంపకందార్ల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు సన్మానం



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా గొర్రెల, మేకల పెంపకందార్ల సమాఖ్య చైర్మన్ శ్రీనివాస్, రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకందార్ల సమాఖ్య మాజీ చైర్మన్ వై నాగేశ్వర్‌యాదవ్‌తో కలిసి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని, నంద్యాల జిల్లా టిడిపి మాజీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డిని వారి గృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో గొర్రెల, మేకల పెంపకందార్ల కర్నూలు జిల్లా కమిటీ సభ్యులు వైస్ చైర్మన్ గుర్రప్ప యాదవ్, జడ్పీటిసి సుంకన్న, రామాంజనేయులు, డైరెక్టర్లు ఎంకె మద్దిలేటి, కె రాముడు, అయ్యన్నయాదవ్, హనిమిరెడ్డి, యుగంధర్ ప్రసాద్, శ్రీనివాసయాదవ్, కుపేంద్రయాదవ్, మద్దయ్యయాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, ఎన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందిగా అమలు చేయాలి

–నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దుచేయాలి

–ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శివారెడ్డి

**కర్నూలు విద్య, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**



అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కర్నూలు నగర మహాసభ స్థానిక సిఆర్ భవన్ నందు నగర కోశాధికారి ఆశోక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ శివారెడ్డి, ఏఐఎస్ఎఫ్ నగర నిర్మాణ బాధ్యులు పి రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా ఏఐఎస్ఎఫ్ మహాసభ పతకాన్ని మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు పతాకావిష్కరణ చేసి సభను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దుచేసి విద్యాహక్కుచట్టాన్ని పకడ్బందిగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటం చేసు ్తందన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్రవా ్యప్తంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ బిల్లులు చెల్లించాలన్నారు. ఆదోనిలో అర్థాంతరంగా నిలిచిపోయిన మెడికల్ కళాశాల పనులను ప్రారంభించి జిల్లాలో వైద్యవిద్య రంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర అధ్యక్షులుగా అభి, ఉపాధ్యక్షులుగా సి మహేంద్ర, షాబిర్, జస ్వంత్, బాలాజి, నగర ప్రధాన కార్యదర్శిగా ఆశోక్, సహాయ కార్యదర్శులుగా అంజి, మహేంద్ర, మధు, బ్రహ్మనందరెడ్డి, నగర కోశాధికారిగా వీరేష్ వీరితో పాటు కార్యవర్గసభ్యులుగా 19 మంది, సమితి సభ్యులుగా 21 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న

## సమాచారం హక్కు చట్టపట్ల అందరికి అవగాహన అవసరం

**గోనెగండ్ల, అక్టోబరు, 23, ప్రభాతవార్త**

సమాచారం హక్కు చట్టపట్ల అందరికి అవగాహన అవసర ం అని ఏడిఏ మహ మ్మద్ ఖాద్రి,ఏవో హేమలత అన్నారు.మండల కేంద్రమైన గోనెగండ్లలోని వ్యవసాయశాఖ కార్యలయం నందు సమాచారం హక్కు చట్టపట్ల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యాలయంలో సహాయ పౌరసమాచార అధికారి,అప్పీల్ అదికారుల పేర్లు ఫోన్ నెంబర్లు ప్రజలకు,రైతులకు కనిపించేవిధంగా ఉండాలని ప్రతి అధికారి యంత్రాంగా పారదర్శకంగా ఉండాలని కోరారు.సమాచారం అడిగిన 30రోజులలోపు అడిగిన వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షఫి.మహేంద్ర,సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నదానం

– పుట్టినరోజు అంటే వేడుకలు చేసుకోవడమే కాదు పేదల కడుపునింపడం ముఖ్యం..




**వెల్దుర్తి, అక్టోబర్23, ప్రభాతవార్త**

పుట్టినరోజు అంటే వేడుకలు చేసుకోవడమే కాదు ఆకలిగా ఉన్న నిరుపేదల కడుపునింపడం ముఖ్యమని తలంచి నిరుపేదలకు అన్నదానం చేసిన కార్యక్రమం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని నారాయణరెడ్డినగర్‌లో బుధవారం జరిగింది.పట్టణంలోని జడ్పీ హైస్కూల్ వద్ద ఓ దుకాణంలో రైతులకు ఉపయోగపడే మందులను అమ్మే ఈశ్వరయ్య తన కుమారుడు నవీన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం చేయాలనుకున్నాడు. తన కుమారుడు,కుమార్తెతో పాటు హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు,అంజితో కలిసి నిరుపేదలు గుడారాలు వేసుకొని ఉంటున్న నారాయణరెడ్డి నగర్‌కు చేరుకొని అక్కడ నిరుపేదలకు తన కుమారుడు,కుమార్తెతో అన్నదానం చేయించారు.పాతబస్టాండ్,రైల్వేస్టేషన్‌లలో ఉన్న నిరుపేదలకు,వృద్ధులకు సైతం అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ చిన్నారులతో చిన్నతనం నుంచే ఆకలిగా ఉన్న వారిని కడుపునింపే మహాకార్యాన్ని చేయిస్తున్న ఈశ్వరయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.పుట్టినరోజున కేక్‌లు కటచేయకుండా ఇలాంటి సేవాకార్యక్రమాలు చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు.

## మద్యం విక్రేత అరెస్ట్

**బనగానపల్లెరూరల్, అక్టోబర్23, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల టంగుటూరు గ్రామంలో జాగటి వెంకటరమణ అనే వ్యక్తి మద్యం క్వార్టర్స్ బాటిల్స్ విక్రయిస్తుండగా సమాచారం మేరకు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య దాడులు చేశారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు టంగుటూరు గ్రామానికి చెందిన వెంకటరమణ అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారంతో టంగుటూరు గ్రామానికి చేరుకుని దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. దీంతో వెంకటరమణ వద్ద 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి

– మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి



**గడివేముల, అక్టోబర్23, ప్రభాతవార్త;** రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం వ్యవసాయ శాఖ మరియు అనుబంధశాఖల ఆధ్వర్యంలో మండలంలోని తిరుపాడు, గడిగరేవుల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పశుసంవర్ధకశాఖకు సంబంధించిన కార్యక్రమాల గురించి రైతులకు తెలియజేశారు. వ్యవసాయ శాఖకు సంబంధించ ఎలుకల నివారణకు విషపు ఎర తయారు చేసేందుకు వరి నూకలు 5 కేజీలు, బ్రోమోడయోలిన్ మందు 100 గ్రాములు మరియు నూనె 100 గ్రాములు 25 ఎకరాలకు సరిపోతుందన్నారు. ముందురోజు వరి చేనులో ఉన్నటువంటి ఎలుకలు బర్రలను మూసి ఉంచాలన్నారు. మరుసటిరోజు ఉదయం ఏయే ఎలుకల బొరెలు తెరుసుకున్నాయో వాటిలోపైన తయారు చేసిన 10 గ్రాములవిషపు ఎరను పేపర్‌లో చుట్టి ఒక బుర్ర దగ్గర 10 గ్రాములు వేయాల్సి ఉంటుందన్నారు. తిరుపాడు గ్రామంలో జొన్న మరియు పత్తి పంటల్లోపొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు శనగ జేజీ-11 విత్తనాలు 25 శాతం సబ్సిడీపై రైతుసేవా కేంద్రాల్లో లభిస్తున్నాయన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకుని ఒక క్వింటాల్‌కు రూ.7050 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక ఎకరాకు 40 కేజీల చొప్పున అత్యధికంగా ఐదు ఎకరాలకు 200 కేజీలు రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రీ సర్వేలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరిస్తాం



**గడివేముల, అక్టోబర్23, ప్రభాతవార్త;** రీ సర్వేలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం గ్రామసభలను ఏర్పాటు చేసిందని తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు బుధవారం మండలంలోని దుర్వేశి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఇందులో 26 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. విచారణ చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. రైతులు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అమరావతి డ్రోన్ సమ్మిట్ మన రాష్ట్రానికి గర్వకారణం

– సమ్మిట్ ద్వారా ఆధునిక టెక్నాలజీ భవిష్యత్తు అభివృద్ధికి దోహదం

– డ్రోన్ సమ్మిట్ గురించి ప్రసంగించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దూరదృష్టి అభినందనీయం

– నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య వంగల పరమేశ్వరరెడ్డి



**బనగానపల్లెరూరల్, అక్టోబర్23, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు మరియు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరు శీనయ్య, టీడీపీ యువనాయకులు వంగల పరమేశ్వరరెడ్డిలు మంగళవారం అమరావతిలో జరిగిన డ్రోన్ సమ్మిట్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డ్రోన్ సమ్మిట్ ఆంధ్ర రాష్ట్రానికే కాకుండా భారతదేశానికి గర్వకారణమన్నారు. ఈ సమ్మిట్ ద్వారా ఆధునిక టెక్నాలజీల ప్రాముఖ్యతను చాటిచెప్పడంతోపాటు భవిష్యత్తు తరాల అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఐదు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సృష్టించడం పట్ల వారు హర్ ్షం వ్యక్తం చేస్తూ, ఇది మన రాష్ట్ర ప్రతిష్టను పెంచిందని, భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరెన్నో దక్కాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి డ్రోన్ టెక్నాలజీ పై చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ టంగుటూరు శీనయ్య మరియు వంగల పరమేశ్వరరెడ్డిలు మ ంత్రి దురదృష్టిని కొనియాడారు. డ్రోన్ టెక్నాలజీలోని వివిధ మౌలిక సదుపాయాల నిర్వహణ, అభివృద్ధిలో వినియోగించడం ద్వారా చాలా గర్వకారణమన్నారు. అదే విధంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రజా శ్రేయస్సు కొరకు తీసుకుంటున్న ప్రయోగాత్మక మార్గాలను వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, కోడి నాగేష్‌బాబు, యనకండ్ల ఖాదర్, మీరాపురం బత్తుల భాస్కర్‌రెడ్డి, తలారి హరి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వం లక్ష్యం




**గోనెగం డ్ల, అక్టోబరు, 23, ప్రభాతవార్త**

రీ సర్వేలలో జరిగిన పొరపాట్లను సరిచేసేందుకు రైతులు భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం అని తహశీల్ధార్ కుమారస్వామి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కులుమాల గ్రామంలో భూ సర్వే గ్రామ సభ నిర్వహించారు.గ్రామంలో ఈ సభకు రైతులు,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.గ్రామ రైతులు దాదాపు 100 మంది పైగానే తమ భూములలో గతంలో సర్వేలు సక్రమంగా నిర్వహించలేదు,మాకు రావాల్సి ఉన్న భూమి ఇక తక్కువగా ఉంది.అంటు కొందరు హద్దులు సక్రమంగా చూపలేదని మరి కొందరు ఇలా పలు రకాల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో రైతుల దగ్గర ను ంచి వినతి పత్రాలను తహశీల్ధార్ స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాలను తీసుకున్నాము మండలంలో సభలు నిర్వహిస్తు న్నాము కావున అన్ని గ్రామాలలో గ్రామసభలు పూర్తి అయిన తరువాత పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ శిరీషా,సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్క సమస్యపరిష్కారం చేయలేనప్పుడు సమావేశం ఎందుకు - మండల ఉపాధ్యక్షురాలు అరుణమ్మ




**పగిడ్యాల, అక్టోబరు 23,ప్రభాతవార్త**
ఒక్కసమస్య పరిష్కారం చేయలేనప్పుడు మండల సర్వసభ్యసమావేశం ఎందుకనీ మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ అన్నారు. మండల సర్వసభ్యసమావేశం బుధవారం ఎంపిపి మద్ది మల్లేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పల్లె అరుణమ్మ మాట్లాడుతూ ఏడాదికాలం నుండి పాఠశాలలో ప్రమాదకరంగా విద్యుత్‌ట్రాన్స్ ఫార్మర్ మారింది తొలగించమనీ మండల సర్వసభ్య సమావేశంలో చెప్పినా పరిష్కరించలేనప్పుడు ఈ సమావేశాలు ఎందుకు వచ్చితిన్మా పోతినమ్మా అనేవిధంగా ఉన్నాయన్నారు. దోమల నివారణకు అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోవడంలేదనీ దసరాపండుగకు సంకిరేణిపల్లెకు వెళ్తె దోమలవల్ల జాగారణ చేయవలసిన దుస్థితి ఏర్పడిందనీ విచారం వ్యక్తం చేశారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ దోమల నివారణకు ఫాగింగ్ నివారణ చేపట్టామనీ సమాదానం ఇచ్చారు. ఎంపిపి మద్ది మల్లేశ్వరి మాట్లాడుతూ ఒక ఉద్యోగి రాజకీయం చేస్తున్నారనీ, రాజకీయం చేయాలనుకుంటే ఉద్యోగం మానుకోని రాజకీయాలు చేయాలన్నారు. తాను టిడిపిలోకి వెళ్తున్నాననీ ఒక ఉద్యోగి ప్రచారం చేస్తున్నారనీ, ఆలాంటి అపోహలకు తావులేదనీ, అధికారులు నమ్మోదన్నారు. ఉన్నవాళ్లు పార్టీలు మారుతారనీ, తాము లేనివాళ్లము పార్టీమారమనీ మాటమీద నిలబడుతామనీ, నిజాయితీగా ఉంటామన్నారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వైఎస్ఆర్ పార్టీ నుండి ఎంపిపిగా చేశారనీ, బైరెడ్డి సిద్దార్థారెడ్డి వెంటేవుంటామనీ, ఎంపిపి పదవీకాలం ఉన్నంతవరకు పార్టీమారే ప్రశక్తిలేదనీ ఎంపిపి పదవి ఉన్నతవరకు మండల అభివృద్ధి కోసం పనిచేస్తామనీ ఎంపిపి మద్ది మల్లేశ్వరి ఉద్ఘాటించారు. మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మార్ తొలగించమనీ మూడు దఫాలుగా మండల సర్వసభ్యసమావేశంలో తీర్మాణం చేయడం జరిగిందనీ అయితే ఇంతవరకు తొలగించలేదనీ, మండల పరిషత్‌లో రూ. 75వేలు కూడాలేవా ట్రాన్స్‌ఫార్మార్‌ను తొలగించడానికి లేవా అనీ, విద్యార్థులకు ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులనీ అసహనం వ్యక్తం చేశారు. బిల్లుపెట్టడంలేదనీ అడుగుతే ఏఈ ఎస్టిమేషన్ వేయడంలేదనీ సమాధానం చెవుతున్నారనీ మండల విద్యాశాఖాధికారి సుభాన్ విచారం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం దృష్టిలోవుంచుకుని రబీసీజన్‌లో శనగవిత్తనాలు రైతులకు అందుబాటులో వుంచాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య, మండల కోఆప్షన్ సభ్యులు సలాం కోరారు. ఈనేపథ్యంలో మహిళలకు ఫ్రీబస్సులు ఎప్పటినుండి నడుపుతారనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. తమ పరిధిలోలేదనీ నిర్ణయం సిఎం చంద్రబాబు నాయుడు తీసుకోవలసి వుందనీ ఆవిషయం మీరు అడగాలనీ ఆర్‌టిసి భాష సమాధానం చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో సరుకులు సక్రమంగా పంపిణీచేయడంలేదనీ తమ దృష్టికి వచ్చిందనీ వాటిపై చర్యలు తీసుకోవాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. మండల అభివృద్ధి అధికారి సుమిత్రమ్మ మాట్లాడుతూ అందరు సమన్వయంతో మండల అభివృద్ధి కోసం కృషిచేయాలనీ కోరారు. ఈసమావేశంలో ఆయాశాఖలక సంబంధించిన అభివృద్ధిపనులకు సంబంధించిన నివేదికలను చదివి వినిపిచారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మోహన్, ఈఓఆర్‌డి బిఎల్ నాగేంద్రయ్య,ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ శివకుమార్, ఎఈపిఆర్ జావీద్‌బాష, ఏఓ జ్యోతికుమార్,కెసికెనాల్ ఎఈ నరేష్, సిడిపిఓ కోటేశ్వరమ్మ, సూపర్‌వైజర్ మంగవల్లి, ఎపిఓ మద్దిలేటి, ఎపిఎం చంద్రకళ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు ఆయాశాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి



**కొత్తపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్తః** గ్రామాల్లో రెవిన్యూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న అన్నారు. ఆయన బుధవారం మండల పరిధిలోని నందికుంట గ్రామం సచివాలయ ఆవరణలో రెవిన్యూ గ్రామసభను సర్పంచ్ నిత్యలక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించిన గ్రామాల్లో గతంలో భూ రీసర్వే లోపాలు ఏమైనా ఉంటే ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. అందులో భాగంగానే గ్రామంలో 75 మంది రైతులు వారి పొలాల కొలతల్లో తప్పులున్నాయని వాటిని పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి బాలరాజు, వీఆర్వో కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వయోజన విద్యపై మండల స్థాయిలో కో-ఆర్డీనేటర్ శిక్షణ



**చాగలమర్రి,అక్టోబర్ 23,ప్రభాతవార్త:** వయోజన విద్య కార్యక్రమంపై మండల స్థాయిలో కో-ఆర్డీనేటర్లకు ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఓ.రాజేంద్రప్రసాద్, ఎం.ఇ.ఓ. అనురాధ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం స్తానిక మండల పరిషత్ సమావేశ భవనంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మండలంలో వెయ్యి మంది నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించాలని పది మందికి ఒక వాలెంటీర్ చొనప్పున అక్షరాస్యత కేంద్రాల నిర్వహణ మ్యాచింగ్ బ్యాచింగ్ చేయు ప్రక్రియను ఐకెపి వెలుగు డిపార్ట్‌మెంట్ చేపట్టనున్నారని వారు తెలిపారు. మండల స్థాయికి కో-ఆర్డీనేటర్ల ఆధ్వర్యంలో నిరక్షరాస్యతను పెంపొంధించుటకు ఈ కార్యక్రమం చేపడుతున్నామని వవారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి తాహిర్ హ/శ్వేవన్, ఐసిడిసి సూపర్‌వైజర్ సుశీల,ఐకెపి ఎ.పి.ఎం.నాగమ్మ,మండల కో-ఆర్నీఏటర్ రాజ్‌కుమార్, మరియు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

**ఎమ్మిగనూరు,అక్టోబరు 23,ప్రభాతవార్త**



ఎమ్మిగనూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోటేకల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థి జి రాజేష్ ఈ నెల 25 నుండి 27వ తేదీ వరకు శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో జరిగే అండర్-14 రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు భీమన్న, వ్యాయామ ఉపాధ్యాయుడు ఉమాపతిలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తూ క్రీడలలో నైపుణ్యంతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి,గంగాధర్, లక్ష్మన్న, నాగరాజు,రమేష్,రామాంజనేయులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా క్రికెట్ పోటీలు

:- ఫైనల్స్‌లో కలం-లాఠీకి హోరాహోరీ పోటీ :- విజేతగా నిలిచిన లాఠీ



**పత్తికొండ,అక్టోబరు 23,ప్రభాతవార్త**
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా పట్టణంలో మంగళవారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పోలీసు,మెడికల్,జర్నలిస్టులు,అడ్వకేట్‌లు క్రికెట్ పోటీల్లో పాల్గొన్నాయి. ముందుగా పోలీస్ అండ్ మెడికల్ డిపార్ట్‌మెంట్ జట్లు తలబడగా పోలీస్ జట్టు గెలుపొందింది. రెండో మ్యాచ్ జర్నలిస్టులు అండ్ అడ్వకేట్లు జట్లు పోటీ పడగా అడ్వకేట్లపై జర్నలిస్టులు విజయం సాధించారు. ఫైనల్ మ్యాచ్‌లో జర్నలిస్టులు-పోలీసులు హోరాహోరీగా తలపడ్డాయి. వరుణ దేవుడి రావడంతో 12ఓవర్ల మ్యాచ్‌ను 6ఓవర్లకు కుదించారు. ముందుగా బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు 6ఓవర్లలో 77పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్‌కు దిగిన జర్నలిస్టులు 6ఓవర్లలో 43పరుగులు మాత్రమే చేయడంతో 34పరుగుల తేడాతో పోలీస్ జట్టు విజయకేతనం ఎగురవేశారు. అంతకుముందు డాక్టర్ కల్పన,ట్రైనీ డిఎస్పీ ఉషశ్రీలు టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ పోటీల్లో ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు,డిఎస్పీ వెంకటరామయ్యలు పాల్గొని బ్యాటింగ్ చేశారు. బెస్ట్ బౌలర్‌గా ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు ఎన్నికై షీల్డ్ అందుకున్నారు. బెస్ట్ బ్యాటర్‌గా తుగ్గలి వార్త విలేకరి విజయ్ ఎన్నికై షీల్డ్‌ను అందుకున్నారు. పోలీస్ జట్టు వరుసగా మూడుసార్లు చాంపియన్‌గా నిలవగా మూడుసార్లు జర్నలిస్టులు రన్నరప్‌గా నిలవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో బత్తిన లోకనాథ్,సుంకన్న,తలారి బ్రహ్మయ్య, రమణ,శరత్,పిఈటి రాజేష్, ల్యాబ్ కాసీం,దండు కృష్ణ,పిఈటి సంఘం జిల్లా అధ్యక్షులు చందునాయక్, మెడికల్‌కు సంబంధించిన నీలకంఠ,సతీష్,రాము,మధుబాబు,సోమప్ప,కడవల సుధాకర్,కారం నాగరాజు, ఎద్దులదొడ్డి హరిబాబు,చౌదరి,శ్రీధర్‌రెడ్డి,సిఐ జయన్న,తుగ్గలి,మద్దికెర,దేవనకొండ,పత్తికొండ సిఐలు,ఎస్‌ఐలు,జర్నలిస్టుల సంఘం నుండి రాజేష్,ఇర్ఫాన్,రాముడు,పవన్,అడ్వకేట్లు కారం నాగరాజు,పాలభాష,మహేష్, సోమప్ప,హెల్త్ డిపార్ట్‌మెంట్ నుండి ఖలీల్,నీలకంఠ,సీనియర్ ప్లేయర్ అంజి,ఇస్పెట్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



**చాగలమర్రి,అక్టోబర్ 23,క్రపభాతవార్త:** స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు క్రీడాంశములందు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పందు, మనిషా, సమీరా అండర్ 17 సాఫ్ట్‌బాల్ నందు హరినారపు సిఇంహా సునీత అండర్ 14 సాఫ్ట్‌బాల్ నందు మరియు చిన్న సంకీర్తన స్టాండ్ బై కింద మరియు అండర్ 17 హ్యాండ్ బాల్ బి.నవ్యశ్రీ, పదవ తరగతిఇ ఎం.షాహీద్ 9వ తరగతి అండర్ 14 నందు ఎంపిక అయినట్లుగా పీడి దాదాపీర్ తెలిపారు. వీరంత కర్నూలు ఔట్‌డోర్ స్టేడియం నందు జరిగే సాఫ్ట్‌బాల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో మరియు నంద్యాలలో కేవన్‌ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన హ్యాండ్ బాల్ ఎంపిక పోటీ నందు పాల్గొని ప్రతిభ కనపరిచి రాష్ట్రాయికి ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులను ఉపాధ్యాయులు, పలువురు అభినంధించారు. ఈ కార్యక్రమంలలోల పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోధ్యాయులు ఐ.డి.కె.శాస్త్రి, శ్రీనువాసులు, మహబూబ్‌బాషా, రాజశేఖర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, నారాయణమూర్తి, నరసింహ్మారెడ్డి, శశంకర్, శ్రీనువాసులు, హరిహారనాథ్‌రెడ్డి, మాబాష, మోహన్‌రాజు, సురేష్, అప్ప, బాబుకుమార్, దేవమునిఇ, ప్రవీణ్‌ఖుమారి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నూనె ఉత్పత్తిలో పామాయిల్ ప్రముఖ పాత్ర



**పాములపాడు, అక్టోబర్ 23, ప్రభాతవార్తః** నూనె ఉత్పత్తిలో పామాయిల్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని లాభదాయకమైన పంట అని ఆత్మకూరు ఉద్యాన అధకారిని కె చందన అన్నారు. పాములపాడు మండలం జూటూరు గ్రామంలో పామాయిల్ చెట్లను ఉద్యానశాఖ మరియు పతాంజలి కంపెనీ ఆధ్వర్యంలో నాటించారు. నంద్యాల జిలా ్లలో ఇప్పుడిప్పుడే పామాయిల్ సాగులోకి వస్తుందని దీనికి వివిధ కంపెనీల సహాయంతో రైతులకు కావాల్సిన సాంకేతిక మరియు సబ్సిడి ద్వారా ఆర్ధికసాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో విలేజ్ హర్టికల్చర్ అసిస్టెంట్‌లు విజయ్, ఆశోక్, ఎంపీఈఓ సునీత, పతాంజలి కంపెనీ మేనేజర్ రమణారెడ్డి, ఫీల్డ్ అఫీసర్ పవన్, రైతులు పాల్గొన్నారు. అనంతరం చెలిమెల్ల, లింగాల గ్రామాలలో పూలతోటలను పరిశీలించారు. పందిరి లేదా తీగజాతి కూరగాయలు సాగుచేసే రైతులకు హెక్టార్‌కు రూ.20,000ల సబ్సిడి కలదని తెలిపారు. పూలతోట పెంపకం ద్వారా బంతి, చామంతి, గులాబీ, మల్లె, లిల్లీ వంటి తోటలకు సబ్సిడి హెక్టారుకు రూ.16,000లు అందిస్తున్నామన్నారు. ఉల్లి విత్తనాలు కిలో రూ.1800లకి సబ్సిడిలో అందిస్తున్నామన్నారు. వీటి కొరకు ఉద్యాన అధికారిని మరియు సంబంధిత రైతు భరోసా కేంద్రాలను రైతులు సంప్రదించాలని తెలిపారు.

## లక్ష్యాన్ని ప్రతిఒక్కరు పూర్తిచేయాలి

**కొత్తపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్తః** గ్రామాల్లో ఉపాధి హామి కూలీలకు కల్పించాల్సిన పనిదినాల లక్ష్యాన్ని ప్రతి ఫిల్డ్ అసిస్టెంట్ పూర్తిచేయాలని వారితో పని పూర్తిచేయించే బాధ్యత మండలస్థాయి అధికారులు తీసుకోవాలని ఏపీడి అన్వారా బేగం సూచించారు. బుధవారం ఎంపీడిఓ కార్యాలయంలో ఎంపీడిఓ మేరి అధ్యక్షతన జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉపాధి హామి అజెండా అంశాలైన లేబర్ టార్గెట్, షోకిట్స్, హౌసింగ్ పనిదినాలు ఇతర అంశాలపై సమీక్షించారు. ఈసందర్భంగా ఏపీడి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వేతనదారులకు కల్పించాల్సిన పనిదినాల లక్ష్యాన్ని ప్రతిఒక్కరు పూర్తిచేయాలన్నారు. పూర్తిచేయనివారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో అడిగిన వెంటనే పనికలి ్పంచకపోతే విధుల్లో ఎందుకున్నట్లని ప్రశ్నించారు. అదేవిధంగా 200 పనిదినాలకు సంబంధించి ముందుగానే పనులు గుర్తించి ఉండాలని సూచించారు. ఉద్యానసాగుపై ప్రతే ్యక దృష్టిసారించాలని చెప్పారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించినవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏపీఓ రాజునాయక్, ఎన్‌ఆర్‌ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు



**పాములపాడు, అక్టోబర్ 23, ప్రభాతవార్తః** తుమ్మలూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు కంటి వైద్యాధికారి షేక్షావలి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పాఠ్యపుస్తకాల్లో చదువుకున్న మాదిరిగా పౌష్టికాహారంతో దృష్టిలోపాలను తొలగించవచ్చని సూచించారు. బుధవారం 237 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 6 మందికి దృష్టిలోపం ఉన్నట్లు నిర్ధారించి వీరికి ఉచితంగా అద్దాలు పంపిణి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు దృష్టిలోపాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కంటి వైదా ్యధికారి షేక్షావలి వివరించారు. ప్రతిరోజు ఆకుకూరలు, క్యారెట్, పాలు, బాధం వంటి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం బాలరాజు, ఆరోగ్యకార్యకర్త మరియు ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ కె పి జీ విద్యార్థి స్టేట్ మీట్‌కు ఎంపిక

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 23, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మున్సిపాలిటి పరిధిలోని కె పి జి హైస్కూల్‌లో ఏడవతరగతి చదువుతున్న విద్యార్థి బి కవిష్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కర్నూలులోని డిఎస్ఏ ఇండోర్ స్టేడియంలో సాఫ్ట్‌బాల్ క్రీడల పోటీల్లో విజేతగా నిలిచి స్టేట్ మీట్‌కు ఎంపికయ్యారు. అలాగే విలువిద్య పోటీల్లో కూడ విజేతగా నిలిచి స్టేట్ మీట్‌కు ఎంపికయ్యారు. విద్యార్థి బి కవిష్‌ను ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రైవేట్‌స్కూల్స్ యాజమాన్య సంఘం తరుపున అపుస్మ అధ్యక్షులు టి అమిర్ బాష అభినందించి రాష్ట్రస్థాయిలో కూడ విజేతగా నిలిచి స్కూల్‌కు, ఆళ్లగడ్డకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం మధు, ఇంచార్జీ హెచ్‌ఎం రఫీ, పిఈటి మాస్టర్ మనోహర్‌లు పాల్గొన్నారు.

## అమడగుంట్లలో పొలం పిలుస్తోంది

**కోడుమూరు,అక్టోబర్ 23, ప్రభాతవార్త ః**
కోడుమూరు మండలం అమడగుంట్ల గ్రామంలో బుధవారం వ్యవసాయ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కర్నూలు డివిజన్ ఎడి సాల్‌రెడ్డి,జిల్లా వనరుల కేంద్రం ఎడిఏ వెంకటేశ్వర్లు,వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి,డాట్ సెంటర్ సైంటిస్టు కిశోర్,కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్, గ్రామ సర్పంచ్ వరలక్ష్మీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ అధికారులు రైతులు సాగు చేసిన పంటల సశ్యరక్షణపై అవసరమైన సందేశాలు, మెలుకువల గురించి వివరించారు. మండలంలో అధిక శాతం రైతులంతా ప్రత్తి,కంది,పొగాకు పంటలను విస్తారంగా సాగు చేసుకున్నారని, వీటికి ప్రస్తుతం కురుస్తున్న వరుస వానలకు పంటలను ఆశించి తెగుళ్లు,చీడ పురుగుల నివారణకు తీసుకోవాల్సిన క్రిమి సంహారం మందుల వినియోగం రైతులకు వివరించారు. అనంతరం వారంతా గ్రామంలో సాగు చేసిన పత్తి,కంది,పొగాల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వారి పంటల సమస్యలపై అధికారులకు విన్నవించి వాటి పరిష్కారంకు అధికారులు తగు సూచనలను గురించి వివరించారు.



## భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

\- మంత్రాలయం తహశిల్దార్ సల్కాపురం రవి




**వగరూరు(మంత్రాలయం),అక్టోబర్ 23,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని భూముల రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యల పరిష్కారానికే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశిల్దార్ సల్కాపురం రవి అన్నారు.బుధవారం మండల పరిధిలోని వగరూరు, వి.తిమ్మాపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాయింట్ ఎల్‌పిఎం సమస్యలు,పొలాల విస్తీర్ణం,అన్నదమ్ము ్మల పొలాల కొలతల సమస్యలు తదితర భూముల సమస్యలను రైతులు అర్జీల రూపంలో తెలియజేస్తే తప్పకుండా పొలాల సమస ్యలను పరిష్కరిస్తామన్నారు.కావున రైతులు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం రెండు గ్రామాల రైతులు తమపొలాల సమస్యలను అర్జీల రూపంలో తహశిల్దార్‌కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఈడిటి గురురాజారావు,మండల సర్వేయర్ అశోక్ విఆర్‌ఓలు ప్రభాకర్,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్, హ్యాండ్ బాల్ పోటీలకు ఆళ్లగడ్డ విద్యార్థుల ఎంపిక



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 23, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా స్పోర్ట్స్ అథారిటి స్టేడియంలో మంగళవారం ఉమ్మడి జిల్లా సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. జిల్లా జట్టు ఎంపికలో ఆళ్లగడ్డ వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు యు17 సైక్లింగ్ పోటీలకు ఎం అనిత, కె మాలిక్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు కృష్ణా జిల్లా నున్నలో 26, 27 తేదిల్లో జరిగే రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొ ్గంటారు. అలాగే గుంటూరు జిల్లాలో 26వ తేది నుండి 28వ తేది వరకు జరిగే యు14 రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎనిమిదవ తరగతి విద్యార్థి డి కార్తీక్‌నాయక్ ఎంపికయ్యారు. ఎంపికయిన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వీర రాఘవయ్య అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు యు వి శేషారెడ్డి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో వచ్చిన వినతులన్నీ పరిష్కరిస్తాం



**కోడుమూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త ః**
కోడుమూరు మండలం ముడుములగుర్తి గ్రామంలో బుధవారం జరిగిన గ్రామ సభకు రైతులు భారీగా తరలొచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో తాహశీల్దార్ వెంకటేష్ నాయక్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యల పరిష్కారం చేపట్టిన రిసర్వే కార్యక్రమాల వల్ల రైతుల సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ గ్రామ సభకు వచ్చే వినతులను 30 రోజుల్లోగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అందుకే ఈ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జరిగిన సభల్లో రైతులు వారి సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. ఈ సభల్లో మొత్తం 62 మంది రైతులు అధికారులకు వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిసర్వే అధికారులు,రిసర్వే డి.టి క్రిష్ణమూర్తి, సర్వేయర్ సునీల్,గ్రామ సర్వే సురేష్,వీఆర్వోలు దస్తగిరి,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో భవననిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీని అమలు చేయాలి - సిపిఐ

**పగిడ్యాల,అక్టోబరు 23,ప్రభాతవార్త**




ఎన్నికలలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం చట్టంలోని జీవోను అమలు చేస్తామనీ హామీ ఇచ్చారనీ ఇచ్చిన హామీప్రకారం అమలు చేయాలనీ పగిడ్యాల మండలం సిపిఐ కార్యదర్శి అబ్దుల్ మజీద్ అన్నారు.బుధవారం మండల కేంద్రమైన పగిడ్యాలలో భవననిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భగా సిపిఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ రెక్కాడితేగానీ డొక్కనిండని భవననిర్మాణ కార్మిల సంక్షేమ చట్టం అమలు చేయాలనీ, భీమా సౌకర్య కల్పించాలన్నారు. ప్రమాదవశాస్తు అంగవైకల్యం జరిగినా కార్మికుని భార్యప్రసూతి అయినా కూతురు వివాహం అయినా వారి సంక్షేమం దృష్టిలో వుంచుకుని పోరాటాలు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. అయితే పాలకవర్గాలు చట్టాన్ని అమలుచేయడంలో విఫలంచెందుతున్నాయన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోలేదనీ, అయితే నూతనంగా ఏర్పడి ప్రభుత్వం అమలు చేస్తామనీ చెప్పి అమలు చేయడంలో తాస్తారం చేస్తుందన్నారు. భవననిర్మాణ కార్మికులకు ఉపాధిలేక ఇబ్బందులకు గురవుతున్నారనీ కావున ఉపాధిపనులు కల్పించాలనీ సిపిఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌండలు అల్లబకాష్, గౌండ సలాం, శశులుమియ్య, అబ్దుల్ రహిమాన్, ఖలీల్, హమీద్‌మియ్య, ప్రసాదు, మస్తాన్‌ఖాన్, షబ్బీర్‌ఖాన్,మాదవగిరి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల విద్యార్థులు

**పగిడ్యాల, అక్టోబరు 23,ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయి హ్యాడ్ బాల్ పోటీలకు పగిడ్యాల మండలం నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శేఖర్ తెలిపారు. బుధవారం ప్రధానోపాధ్యాయులు బి.శేఖర్ మాట్లాడుతూ ఈ నెల 26వతేదీ నుండి 28వతేదీవరకు గుంటూరు జిల్లా తెనాలిలో జరుగు రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ -14 హ్యడ్‌బాల్ విభాగంలో 8వ తరగతి చదువుతున్న ఎన్.మహేష్, 7వ తరగతి చదువుతున్న ఎస్.సెహనాజ్ జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టుతరుపున పాల్గొంటున్నారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శేఖర్ అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎన్.మహేష్, సెహనాజ్‌లను పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్ డి.నరసింహ అభినందించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలనీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు జి.శ్రీనివాసులురెడ్డి, పిడి వై చంద్రమోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## "మీ కోసం" "పోలీస్‌శాఖ" అవగాహన సదస్సు



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 23, ప్రభాతవార్తః** స్థానిక ఆత్మకూరు రోడ్డులోని సెయింట్ జోసెప్స్ మహిళా కళాశాలలో "మీ కోసం" "పోలీస్ శాఖ" అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇన్స్‌స్పెక్టర్ అఫ్ పోలీస్ విజయలక్ష్మీ హాజరయ్యారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు, విద్య ప్రాముఖ్య, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, ప్రేమ పేరుతో మోసపోవడం నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలను సూచించారు. వారు మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి సమస్యలను ఎదుర్కొని ఏవిధంగా ఇన్స్‌స్పెక్టర్ స్థాయికి ఎదిగారో తమ అనుభవాలను పంచుకొని విద్యార్థులను ప్రేరేపించారు. ఇందులో భాగంగా ఎస్ఐ ప్రేమ, కానిస్టే ్టబుల్ పుల్లమ్మ, కరస్పాండెంట్ రాజమ్మ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయకుమారి, అధ్యాపకులు, ఇంటర్, డిగ్రీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## యురేనియం తవ్వకాలు జరిపితే అడ్డుకుంటాం..

**దేవనకొండ,అక్టోబరు 23,ప్రభాతవార్త**
మండల పరిధిలోని కప్పట్రాళ్ల ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలు జరిపితే అడ్డుకుంటామని టిడిపి నాయకుడు మల్లెపల్లె రంగడు తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యురేనియం తవ్వకాలు చేపడితే గ్రామాలు,గ్రామాలు ఖాళీ చేయాల్సిన పరిస్థితి నెలకొనడంతో పాటు పచ్చని పొలాలు నాశనమై మానవాలికి మనుగడకు ప్రమాదం పొంచి ఉందన్నారు. కప్పట్రాళ్ల ఫారెస్ట్‌లో వెలసిన ఆరాధ్యదైవం శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలకు గత ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగిందని ఇప్పుడున్న ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో యురేనియం తవ్వకాలు జరుగకుండ పి కోటకొండ,కప్పట్రాళ్ల,బేతపల్లి,జిల్లెడుబుడకల,చెల్లెలచెలిమిల, మాదాపురం గ్రామస్తులందరు ఐక్యతతో ముందుకెళ్లి యురేనియం తవ్వకాలు చేపట్టకుండ చూద్దామన్నారు., షాబిర్ బాష, రాష్ట్రసమితి సభ్యురాలు శివాని, జిల్లా ఉపాధ్యక్షుడు శరత్, నగర నాయకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్ర నదికి పెరిగిన వరదనీరు

- 23 గేట్లుఎత్తి,1.11 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల
- భక్తులు,రైతులు జాగ్రత్తగా ఉండాలంటున్న అధికారులు
- మైకులద్వారా హెచ్చరిస్తున్న శ్రీమఠం యాజమాన్యం
- నదీతీరంలో పర్యవేక్షిస్తున్న తహశిల్దార్,సిఐ



**మంత్రాలయం,అక్టోబర్ 23,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నదికి భారీగా వరదనీరు వచ్చిచేరింది.ప్రస్తుతం తుంగభద్ర నది ప్రమాదకరంగా ప్రవహిస్తోంది.కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర నది పూర్తిగా నిండినట్లు సిడబ్ల్యుసి అధికారులు తెలియజేశారు. ప్రస్తుతం తుంగభద్ర డ్యాంలో 101.461 టిఎంసిల నీరు నిల్వవుంది.టిబిడ్యాం అధికారులు 23 గేట్లు తెరిచి 1,11,696 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.దీంతో మంత్రాలయంలో తుంగభద్ర నది ప్రమాదకరంగా ప్రవహిస్తోంది.ముఖ్యంగా నియోజకవర్గంలోని కౌతాళం మండలం మేళిగనూరు,నదిచాగి,మరళి,గుడికంబాల కోసిగి మండలంలోని సాతనూరు,అగసనూరు మంత్రాలయం మండలంలోని టి.నారాయణపురం, కాచాపురం, రాంపురం, మాధవరం,చెట్నహళ్ళి,మంత్రాలయం తదితర గ్రామాల రైతులు,ప్రజలకు అధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీచేశారు.ఎవరుకూడా నదీతీరానికి వెళ్ళకూడదని ఆయా గ్రామాల విఆర్ఓలతో సమాచారం అందించారు. రజకులు నదీతీరానికి వెళ్ళకూడదని తెలియజేశారు. పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో శ్రీమఠం అధికారులు మైకులద్వారా హెచ్చరికలు జారీచేస్తున్నారు.తహశిల్దార్ సల్కాపురం రవి,సిఐ పుల్లెం రామాంజులు.ఎస్ఐలు పరమేష్ నాయక్ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు నదీ ప్రవాహం సమాచారం తెలుసుకొని ప్రజలు,రైతులు,భక్తులకు ఎటువంటి ప్రమాదం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్న.. నర్సింగ్ హోంపై చర్యలు తీసుకోవాలి



- బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ

**ఆదోని, అక్టోబరు 23,ప్రభాతవార్త**

పట్టణంలో నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్న వంశీచైతన్య నర్సింగ్ హోంపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ ఆరోపించారు. బుధవారం నర్సింగ్‌హోంను కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీంలు మాట్లాడుతూ ఆసుపత్రి నందు లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని కంప్లైంట్ వచ్చినందున మేము ఈ ఆసుపత్రికి వచ్చామని తెలిపారు. ఆసుపత్రిని పరిశీలిస్తున్న సందర్బంలో భవన నిర్మాణం,వచ్చినటువంటి రోగులకు అపరిశుభ్రంగా ఉన్నటువంటి రూములను కేటాయించడం, రోడ్డుపైనే కట్టడం,హాస్పిటల్‌కు డ్రైనేజీ వ్యవస్థ కూడా లేకపోవడం ఇవన్నీ కూడా ప్రభుత్వానికి విరుద్ధంగా ఉన్నటువంటి కార్యకలాపాలన్నారు. అంతేకాకుండ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు కాకుండ కొంతమందికి డబ్బులు ఇచ్చి వంశీచైతన్య హాస్పిటల్‌కు సిఫారసు చేసుకుని అక్కడ ఆరోగ్యశ్రీ కింద బిల్లు పెట్టుకునేటువంటి అతిపెద్ద కుట్ర ఈ ఆసుపత్రి నందు జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే ఈ ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కూటమి నాయకులు మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ అనుపమకి ఫిర్యాదు పత్రం అందచేసి అక్రమ కట్టడాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహులు,జనసేన నాయకులు పులిరాజు,నాయకులు నాగార్జున,కాకా సింగ్, పరమేష్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రిసర్వేలతో సమస్యలు పరిష్కారం

- జాయింట్ కలెక్టర్ బి.నవ్య



**గూడూరు,అక్టోబర్ 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూసమస్యలను పరిష్కరించేందుకు చేపట్టిన రిసర్వేలతో సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య తెలిపారు. బుధవారం గూడూరు మండలం కె.నాగలాపురం గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జె.సి రైతుల నుద్ధేశించి ప్రసంగించారు. గ్రామాలల్లో భూసమస్యలపై సతమతమవుతున్న రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రిసర్వే కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుల నుంచి వచ్చిన వినతులను 30 రోజుల్లోగా పరిష్కారం అవుతాయని చెప్పారు. అందుకే రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ కె. రామాంజినేయులు, గ్రామ సర్పంచ్ నైయోమి,రిసర్వే అధికారి క్రిష్ణారెడ్డి,గ్రామ సర్వేయర్ హరీష్‌లు పాల్గొన్నారు. ఈ గ్రామ సభ ద్వారా గ్రామంలోని రైతులు వారి సమస్యల గురించి 29 వినతులను అందజేశారు.

# అత్యవసర సమయాలలో వందకు ఫోన్ చేయండి



**ప్యాపిలి అక్టోబరు23 ప్రభాతవార్త:** అత్యవసర సమయాలలో వంద నెంబరుకు ఫోన్ చేస్తే పోలీసులు రక్షణ కల్పిస్తారని ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమర వీరుల వారోత్సవాల సందర్భంగా బుధవారం ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో ఈవ్ టిచింగ్, ర్యాగింగ్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలు, పాఠశాలల వద్ద విద్యార్థినీలను ఈవ్ టిజింగ్, ర్యాగింగ్‌లకు పాల్పడితే కేసులతో పాటు జైలుకు పోవాల్సి ఉంటుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాల సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. సైబర్ నేరాలు జరిగిన తరువాత వెంటనే పోలీసు స్టేషన్‌లలో పిర్యాదు చేస్తే విచారించి న్యాయం చేస్తామని తెలిపారు. న్యాయచట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కోరారు. విద్యార్థి దశలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడి బంగారు భవిష్యత్తు ఉన్న జీవితాలను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. సమాజ రక్షకులైన పోలీసులకు ప్రజలు సహకారం అందించారని, ప్రజల మాన, ప్రాణ, ఆస్తుల పరిరక్షణలో అనేక మంది ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూధన్, ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, ఎన్ఎస్ఎస్ పివో నవీనాపాటి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యార్థి బస్సు సమయానికి నడపాలి

వార్త కథనానికి స్పందన



**ఆత్మకూరు,అక్టోబర్23,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలకు విద్యార్థి బస్సు సర్వీసును విద్యార్థుల పాఠశాల, కళాశాలల సమయానికి నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు కే.దినేష్‌కుమార్, మండల అధ్యక్ష, కార్యదర్శిలు సాయి, ప్రశాంత్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్‌టిసి డిపోలో విద్యార్థి బస్సు సర్వీసులు కొనసాగించాలని డిపో అధికారి బాషకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పలు కళాశాలలు, పాఠశాలలో విద్యార్థులు విద్యానభ్యశించడానికి వస్తున్నారన్నారు. వారికి సమయానికి విద్యార్థి బస్సులు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. కొక్కెరెంచ, సిద్దాపురం విద్యార్థి బస్సు సర్వీసులను సమయానుకూలంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమయానికి బస్సులు రాకపోవడంతో విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు రావడానికి ఆలస్యం మవుతుందని తెలియాజేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఆర్‌టిసి డిపో మేనేజర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాబు, అంజి, వంశీ, భరత్, బాలాజి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను.. బాధిత కుటుంబాలకు అందజేత

- ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 23, ప్రభాతవార్తః**

సిఎం సహాయ నిధి కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆళ్లగడ్డ తాలూకకు రూ.3,71,000లు మంజూరు చేశారు. ఈమొత్తాన్ని బుధవారం తమ కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖీలప్రియ బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేశారు. ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామానికి చెందిన తలారి రామసుబ్బమ్మకు రూ.90,000లు, దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామానికి చెందిన చేకూరి శకుంతలకు రూ.81,000లు, ఉయ్యాలవాడ మండలం పెద్ద యమ్మనూరు గ్రామానికి చెందిన కర్ర హర్షిత్‌రెడ్డికి రూ,2,00,000లు బాధితకుటుంబాలకు అందజేశారు. ఈసందర్భంగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే భూమా అఖీలప్రియకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళా సంఘాల ఉత్పత్తులకు హోల్ సేల్ మార్కెటింగ్ కల్పించండి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, అక్టోబరు 23, ప్రభాతవార్త :** జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు హోల్ సేల్ మార్కెటింగ్ కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా డి ఆర్ డి ఎ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే అంశంపై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా హోళగుంద మండలం నెరణికి గ్రామానికి చెందిన తోటదళ బసవేశ్వర గ్రూపు ఎస్ హెచ్ జి మహిళలు తయారుచేసిన జ్యూట్ బ్యాగులను కలెక్టర్ కు చూపించారు.. కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో ఎస్ హెచ్ జి మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే అంశంపై చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలు తయారుచేసిన ఉత్పత్తులకు వ్యాపార అవకాశాలు పెరిగే విధంగా లోకల్ మార్కెట్ తో లింక్అప్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. రేపటినుండి ఏపీఎంలు కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాల్లో మార్కెట్ ను స్టడీ చేసి ఆయా షాపులు, సూపర్ మార్కెట్ లకు మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను టై అప్ చేయాలని కలెక్టర్ డి ఆర్ డి ఎ పి డి శ్రీధర్ రావును ఆదేశించారు.. పది రోజు లోపల ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే కార్మిక శాఖ సహకారంతో అన్ని షాపులు, సూపర్ మార్కెట్ల యాజమాన్యాలతో ఉత్పత్తులను టై అప్ అంశంపై చర్చించేందుకు ఒక సమావేశం ఏర్పాటు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. అదే రోజున మహిళలు తయారుచేసిన ఉత్పత్తులతో ఒక ఎగ్జిబిషన్ ను ఇక్కడ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సిపిఒ హిమ ప్రభాకర్ రాజు, అధికారులు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకందారుల చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కురువ శ్రీనివాస్

**హోళగుంద, అక్టోబర్23, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకందారుల చైర్మన్ ఎలక్షన్‌లో ఏకగ్రీవంగా కురువ శ్రీనివాస్ ఎన్నికైనట్లు హోళగుంద మండల గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులు ఎం.అమనుల్లా తెలిపారు. కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డిలకు అలాగే ఏకగ్రీవంగా ఎన్నికైన కురువ శ్రీనివాస్‌లను అమనుల్లా పూలమాలలు, శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో గొర్రెల పెంపకందారుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని వారికి సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని ఎంపి బస్తిపాటి నాగరాజును కోరారు. అదే విధంగా మండల కేంద్రమైన హోళగుందలో పది ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి వాటిలో పశుగ్రాసం పెంచుకునే విధంగా సహాయం చేయాలని వారు కోరారు. ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకందారుల చైర్మన్ శ్రీనివాస్, ఎంపి బస్తిపాటి నాగరాజు, జిల్లా టీడీపీ తిక్కారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఆ కార్యక్రమాలు చేపట్టి గొర్రెల పెంపకందారులను ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఇ శ్యాంబాబు, కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి, ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం మాజీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో గొర్రెల పెంపకదారులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ పోస్టుల ధరఖాస్తులకు 25 వరకు గడువు



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 23, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి వర్కర్ , హెల్పర్ పోస్టుల నియమకానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణకు ఈనెల 21 వరకు ఉన్న గడువును 25 వరకు పొడిగించడం జరిగిందని ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి తేజశ్వరీ తెలిపారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూక ఐసిడిఎస్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి వర్కర్ పోస్టులకు ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల-1 బిసి డి, శిరివెళ్ల మండలంలోని గుంప్రమాన్‌దిన్నె-1 బిసి -ఏ, ఎర్రగుడిదిన్నె -1 ఈడబ్ల్యుఎస్‌లు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. అలాగే అంగన్వాడి హెల్పర్ పోస్టులకు 16 కేంద్రాల్లో ఖాళీలకు ధరకాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు కార్యాలయ పనివేళ్లలో సంప్రదించాలన్నారు.

# ప్రభుత్వ హాస్టల్‌ను సందర్శించిన జిల్లా రెండో అదనపు జడ్జి

- విద్యార్థుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్న జడ్జి పి.జె.సుధ
- చదువుతో రాణించాలని పిలుపు



**ఆదోనిలీగల్, అక్టోబర్23, ప్రభాతవార్త;**

ఆదోని పట్టణంలోని ఆదోని-ఎమ్మిగనూరు సర్కిల్ సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతిగృహాన్ని జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు, హాస్టల్ వార్డెన్ సిద్ధప్పతో మాట్లాడారు. విద్యార్థుల యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చదువులు, వారి వసతుల గురించి విచారించారు. ప్రభుత్వం తరపున విద్యార్తులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశరు. ఇంకా ఏమైనా మెరుగైన సౌకర్యాలు అవసరమైతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వార్డెన్ సిద్ధప్ప మాట్లాడుతూ 10 స్నానపు గదులు, 10 మరుగుదొడ్లు అవసరం ఉన్నట్లు తెలిపారు. స్పందించిన జడ్జి తక్షణమే తమ న్యాయశాఖ పరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వీటన్నింటికీ అవసరయ్యే ఖర్చులకు గానూ దాదాపు రూ.50 లక్షలు వరకు అవసరం కావొచ్చని వార్డెన్ జడ్జికి వివరించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ నరసింహులు, సిబ్బంది మేరీ, హాస్టల్ సిబ్బంది రామయ్య, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు సమీక్షా సమావేశం...

- సమస్యల పరిష్కారానికి కృషి చేయండి
- మండల ప్రత్యేకాధికారి రాజా రఘువీర్



**కౌతాళం, అక్టోబర్23, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం మరియు గృహ నిర్మాణశాఖల అధికారులతో మండల ప్రత్యేకాధికారి రాజారఘువీర్, ఎంపీడీఓ సుబ్బరాజు సమావేశమయ్యారు. ఆయాశాఖలలో జరిగిన అభివృద్ధి పనులు, జరుగుతున్న పనులపై ఆరా తీశారు. జాతీయ ఉపాధిహామీ పథకంలో లేబర్ రిపోర్టింగ్, పారం పాండ్స్, హార్టికల్చర్, పల్లె పండగ-పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో భాంగా భూమిపూజ చేసిన రోడ్లు, డ్రెయిన్స్, బ్లాక్ ప్లాంటేషన్, క్యాటిల్ షేడ్స్, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లు, ఫీల్డ్ అసిస్టెంట్ నియామకాలపై మార్గదర్శకాలపై చర్చించినట్లు తెలిపారు. పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కార్యక్రమ అధికారి మాధవశంకర్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మహమ్మద్‌రఫీ, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే చర్యలు

- వేముగోడులో పల్లె నిద్ర చేపట్టిన సీఐ



**గోనెగండ్ల, అక్టోబరు, 23,ప్రభాతవార్త** గ్రామాలలో శాంతి భద్రతకు ఎవరైనా ఎంతటివారైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ గంగాధర్ తెలిపారు.బుధవారం మండలంలోని వేముగోడు గ్రామాంలో పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఎలాంటి తగాదాలు,కలహాలు ఉన్న తక్షణమే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.సైబర్ నేరాలు జరిగిన వెంటనే 1930అనే నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నాపై వచ్చిన ఆరోపనలు అవాస్తవాలు : లెక్చరర్ వెంకటరామిరెడ్డి

## : వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగిస్తే లీగల్ చర్యలు

**నంద్యాల,అక్టోబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి :**



బావిబారత పౌరులను ఎంతోమందికి విద్యను ప్రసాదించి వారి అభ్యన్నతికి దోహదపడ్డ తనపైచేస్తున్న అరోపనులు అవాస్తవాలని సీనియర్ లెక్చరరు వెంకటరామిరెడ్డి అన్నారు.బుదవారము స్థానిక సూరజ్ హోటల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేషములో అయన మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా నంద్యాలలోని పలు జూనియర్ కాలేజిలో అద్యాపక వృత్తిలో కొనసాగుతున్నానని చెప్పారు. నాకు ఏ కాలేజిలో కూడా చెడ్డ పేరు వచ్చిన డాఖనాలు లేవన్నారు. ఒక వేళ చెడు అరెపనులు వచ్చి ఉంటే వెంటనే సదురు కాలేజి నుంచి తొలగించడము జరుగుతుందన్నారు,అలాంటి సంఘటనలు ఏ కోశాన నా చరిత్రలో జరుగ లేదన్నారు. నాపైన కక్షగటి వ్యక్తిగత స్వేచ్చకు ప్రతిష్టికు భంగము కలిగించాలన్న దురుదేశముతోనే ఈ అరెపనులు చేయడము దుర్మాగర్గం దుశ్చర్యఅని మండిపడ్డారు. పాణ్యంకు చెందిన సమాజ్ వాది పార్టి నాయకుడు పేరుగు కృష్ణయాదవ్ అనే వ్యక్తి చేసిన అరెపనులో ఎలాంటి వాస్తవాలు లేవని అయన అన్నారు. సమాజ్ వాజ పార్టి నాయకుడు కృష్ణయాదవ్ వెనుక ఎవరున్నారో నాపై కుట్రలు తనతో ఎవరు చేస్తున్నారో బయటకు రావాలని కోరారు. కృష్ణయాదవ్ అనే వ్యక్తి ఎందుకంత పర్సనల్ ఇంటెస్టో నాకు అర్థము కావడము లేదు.అలాగే తనలో నాకు వ్యక్తిగత గొడవలు లేవన్నారు కాని నాపై కృష్ణయాదవ్‌తో కాలేజి అడ్మిషన్‌లు నిర్వహించే మే నెలలో విద్యార్థినీల పట్ల నేను అసభ్యంగా ప్రవర్థించాని అరోపనలు చేయడమేంటో వారి విజ్ఞతకే వదిలేస్తున్నారు. అతనే స్వయంగా వీడియో తీసుకుని నాపై అరెపనులు చేయడము ఎంతో వరకు సమంజసమన్నారు. నాపై పలు అరోపనలు వచ్చిన నేపథ్యచంలో ఏ విద్యార్థినీ తల్లిదండ్రులు కాని నాపై కంప్లైంటు ఇవ్వడం కాని జరుగలేదన్నారు. అలాంటి సమయంలో విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్థించాడని నాపై సదరు అనామక వ్యక్తి అరెపనులు చేయడము అంతేకాదు బోర్డు అఫ్ ఇంటర్మీడియట్‌కు కూడా నాపై పిర్యాదు చేస్తానిన అనడము ఎంత వరకు సమంజసం అని అన్నారు..

# కొలిమిగుండ్ల పంచాయతీకి ట్రాక్టర్ మంజూరు

**కొలిమిగుండ్ల, అక్టోబర్23, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో చెత్త సేకరించడానికి గ్రామ పంచాయతీకి కొత్త ట్రాక్టర్ మంజూరైనట్లు కొలిమిగుండ్ల సర్పంచ్ శివరాముడు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రూ.6.80లక్షలు విలువచేసే పర్గోసన్ ట్రాక్టర్ ఇంజన్‌ను తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ



మేరకు మంజూరైన ట్రాక్టర్‌ను శివరాముడు కోవెలకుంట్లలోని షోరూమ్‌కు వెళ్లి స్వయంగా సర్పంచే డ్రైవింగ్ చేసుకుంటూ బుధవారం సాయంత్రం కొలిగుండ్ల గ్రామానికి తీసుకుని వచ్చినట్లు ఆయన తెలియజేశారు. ట్రాక్టర్ ఇంజన్ మాత్రమే తెచ్చామని త్వరలోనే ట్రాలీ తయారుచేయించి చెత్త సేకరిస్తామని సర్పంచ్ శివరాముడు తెలిపారు.